ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 05, జూన్ 2023



ఇయ్యాల ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట పటేల్ నగర్ చౌరస్తా లో గల బస్తీ దవాఖాన ఆవరణలో స్థానిక కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ AMOH జ్యోతిబాయ్, ఎస్ఎఫ్ఏ సిబ్బంది ఉమేష్,పాషా, శ్రీనివాస్, రామ్ కి సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 పరీక్షకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్...

11న ఎగ్జామ్.. పరీక్ష ఏర్పాట్లలో అధికారులు బిజీబిజీ

2



## దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ ఫస్ట్ ప్లేస్..

2



## 48 గంటలు అస్సలు రెస్ట్ లేకుండా...

15 వందల మంది కార్మికుల కష్టం..

3

## ధూంధాంగా తెలంగాణ రాష్ట్రావతరణ

# దశాబ్ది వేడుకలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

- అంబర్‌పేటలో విద్యుత్ ప్రగతి విజయోత్సవం సంబురాలు
- పాల్గొన్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే కాలేరు
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందని వెల్లడి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 4:** తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది వేడుకలు అంబర్ పేట నియోజకవర్గంలో ధూంధాంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఇయ్యాల అంబర్ పేట క్రౌన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ విద్యుత్ విజయోత్సవం సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. సమావేశానికి ముందుగా రాష్ట్ర ఆవిర్భావానికి ముందు విద్యుత్ పరిస్థితి, రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాధించిన ప్రగతిని వివరించే ప్రత్యేక డాక్యుమెంటరీని మంత్రి ప్రదర్శించారు.ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక రంగాలు ఎంతో అభివృద్ధిని సాధించాయని అన్నారు.ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనే వివిధ రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్ అందుతుందని, నాయీ బ్రాహ్మణులు, రజకులకు సబ్సిడీపై విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్‌శాఖలోని ఉద్యోగులు, సిబ్బంది కృషితోనే ఇది సాధ్యమైందంటూ ప్రశంసించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అంధకారంలో ఉండాలని ఎగతాళి చేశారని, వాటిని కొట్టి పారేస్తూ అనేక వ్యయ ప్రయాసలకోర్చి విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసినట్లు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అరకొర విద్యుత్ సరఫరా తో ప్రజలకు అవస్థలు ఏర్పడేవని వేసవి వచ్చిందంటే విద్యుత్ కోసం రాష్ట్రమంతటా ధర్నాలు, రాస్తారోకో లు జరిగేవి.. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల విద్యుత్ లేదని మంత్రి శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు... దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేనటువంటి విద్యుత్ సంస్కరణలను



మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

తీసుకువచ్చి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు...

ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ సమయంలో విద్యుత్ సంక్షోభం నుంచి ఈ తొమ్మిది సంవత్సరాలలో మిగులు విద్యుత్ వైపు పరుగులు పెడుతున్నామన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన ప్రగతి అభివృద్ధి అని, ముఖ్యమంత్రి గారి సూచనలతో విద్యుత్ అధికారుల ఎనలేని కృషివల్లే ఇది సాధ్యం అయిందన్నారు. గృహ, వాణిజ్య పరిశ్రమల తో పాటు అన్ని రంగాలకు నిరంతర 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఇ. విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొమ్మిది సంవత్సరాలలో విద్యుత్ రంగంలో అనేక ప్రగతిని సాధించామని తెలిపారు. గతంలో పవర్ హాలిడేలు క్రాఫ్ హాలిడేలు విద్యుత్ కోతలు తో తెలంగాణ ప్రజలు అనేక అవస్థలు పడ్డ మాట వాస్తవం కాదాని ప్రశ్నించారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు, ఏక్కడ విద్యుత్ కోతలు లేకపోవడం, నిరంతర విద్యుత్ తో పరిశ్రమలు తరలిరావడం ఇవన్నీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు అంబర్ పేట తాశీల్దార్ లలిత, అంబర్ పేట సీఐ డి. అశోక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి తలసాని



విద్యుత్ ప్రగతిని వివరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## సీఎం కేసీఆర్‌కు బీసీలంటే కపట ప్రేమ: ఆర్.కృష్ణయ్య

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** ముఖ్య మంత్రి కేసీఆర్ బీసీల పట్ల నిర్లక్ష్యం పాటు వివక్షను చూపుతున్నాడని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు.

ఇయ్యాల కాచిగూడలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చేయాలని విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఎలాగైతే ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నారో బీసీలకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు... గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తాను ఐదు రోజులపాటు నిరాహార దీక్ష చేసి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ సాధించానని కాగా బలిదానాలు చేసి సంపాదించుకున్న తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ విద్యార్థులకు ఫీజు రద్దు చేశారని, ప్రైవేట్ కాలేజీలు ఫీజు నియంత్రణ చట్టం లేక ఇష్టారీతిన ఫీజుల దోపిడీకి తెరలేపుతున్నాయని దానితో పేద కుటుంబాల్లో బీసీ పిల్లలు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.



తెలంగాణ రాష్ట్రం వస్తే కార్పొరేట్ కళాశాలను రాష్ట్రం నుంచి వెళ్ళగొడతామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని, కానీ అవే కాలేజీల్లో ఇప్పుడు టిఆర్ఎస్ నాయకులకే వాటాలు ఉన్నాయని మండిపడ్డారు ఈ కళాశాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు..ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాలను అవసరం లేకున్నా నూతనంగా కొత్తవి నిర్మిస్తున్నారు.

కానీ రాష్ట్రంలో ఉన్న 20095 బీసీ హాస్టల్స్‌కు 321 గురుకుల పాఠశాలకు ఒక్క సొంత భవనం లేకున్నా వాటిని పట్టించుకోవడంలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలపై వివక్షను కొనసాగిస్తే 52 శాతం ఉన్న బీసీల అగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు..

## పరిసరాలు నీట్‌గా ఉంచండి

**కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 5:** జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్మికులతో ఇయ్యాల గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ రివ్యూ నిర్వహించారు. డివిజన్‌లో పారి శుద్ధ్య నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. రహదారులు నీట్‌గా ఉంచాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఏఎంహెచ్ వో జ్యోతి, SS తిరుపతి నాయక్, జవాన్లు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య నిర్వహణ రివ్యూలో మాట్లాడుతున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

## సీఎం కేసీఆర్‌కే మహారాష్ట్ర వంజర్ల మద్దతు..

- ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలము 5 కోట్ల నిధులు కేటాయించండి
- బోగస్ ట్రస్ట్‌కు కేటాయింపులొద్దు
- సీఎం సీఆర్‌కు విజ్ఞప్తి చేసిన వంజరి సంఘాల నాయకులు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** మహారాష్ట్రలో నివసిస్తున్న వంజరి కులస్తులు కేసీఆర్ విధానాల పట్ల ఆకర్షితులై ఆయనకు మద్దతుతెలుపుతున్నారని అఖిలభారత వంజరి సేవా సంఘంసీనియర్ జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేర్ కృష్ణ, తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం మాజీ అధ్యక్షులు కాలేరు విశ్వనాథం, తెలంగాణ

మిగతా..2లో

## నియోజకవర్గంలో అద్దంలా రహదారులు

**నల్లకుంట సత్యనగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 5:** నల్లకుంట డివిజన్ సత్యానగర్ లో సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో కొత్త సీసీ రోడ్డు పనులకు ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, స్థానిక కార్పొరేటర్ వై. అమృతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను అద్ధం తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేడి ప్రసాద్, గోనె ప్రదీప్ రావు, కూర నరేందర్, రాము యాదవ్, భూపతినాథ్, కిషన్ రావు, గాలపల్లి శంకర్, అడ్వకేట్ సత్యం, సతీష్ చంద్ర,వీరయ్య గౌడ్, మూర్తి, గాలపల్లి సురేష్,బిక్షపతి,సురేందర్, బొజ్జ రాజు, ప్రదీప్, కలీం, లక్ష్మీ నరసింహ, అరవింద్ , నాగేందర్,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



General

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/


జనరల్ న్యూస్ సోమవారం 05, జూన్ 2023


# డీజీపీ ఆఫీస్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీజీపీ కార్యాలయంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, డీజీపీ అంజనీ కుమార్‌తో సహా పలువురు సీనియర్ పోలీస్ అధికారులు మొక్కలు నాటారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదినం సందర్భంగా ఆయనకు పోలీసు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీజీలు రాజీవ్ రతన్, సంజయ్ కుమార్ జైన్, ఐజీలు కమల్ హాసన్‌రెడ్డి, ఎం రమేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పరీక్షకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్...



## 11న ఎగ్జామ్.. పరీక్ష ఏర్పాట్లలో అధికారులు బిజీబిజీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** ఎట్టలకేలకు తెలంగాణలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణ హైకోర్టు నిర్ణయంతో పరీక్షా నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయబోతున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి. చాలా కాలంగా గ్రూప్ వన్ ఎగ్జామ్ కోసం దాదాపు 3 లక్షల 60వేలకుపైగా అభ్యర్థులు అత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలతో అభ్యర్థుల్లో నమ్మకం ఏర్పడింది.

హైకోర్టు నిర్ణయంతో జూన్ 11వ తేదీ (ఆదివారం)న గ్రూప్ 1 ఎగ్జామ్ నిర్వహించాలని అధికారులు కూడా నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మొత్తం 3 లక్షల 63 వేల మంది గ్రూప్ 1 ఎగ్జామ్ రాసేందుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. 503 పోస్టులకు టీఎస్ పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

### అంతకుముందు ఏం జరిగిందంటే..?

తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా రద్దయిన గ్రూప్-1 ప్రిలిమ్స్ జూన్ 11న జరగనుంది.

2022 ఏప్రిల్ 26న 503 పోస్టులతో తెలంగాణ తొలి గ్రూప్-1 ప్రకటనను టీఎస్‌పీఎస్సీ వెలువరించింది. రాష్ట్రవ్యాప్తంగా 3,80,202 మంది దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబరు 16న ప్రిలిమినరీ నిర్వహించగా 2,85,916 మంది రాశారు. పేపర్ లీకేజీ కారణంతో ఈ పరీక్షను రద్దు చేసి, జూన్11న నిర్వహించనున్నారు.

# ప్రతిపక్షాల సమావేశం వాయిదా..

## కాంగ్రెస్, డీఎంకే విజ్ఞప్తులే కారణం

**ఇయ్యాల్టి న్యూస్, పాట్నా, జూన్ 5:** ఈ నెల 12న పాట్నాలో జరగాల్సిన ప్రతిపక్ష పార్టీల సమావేశం జూన్ 23కు వాయిదా పడింది. కాంగ్రెస్, తమిళనాడు మిత్రపక్షం అభ్యర్థన మేరకు తేదీని మార్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ గైర్హాజరీని దృష్టిలో ఉంచుకుని ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం USలో ఆరు రోజుల పర్యటనలో ఉన్నారు. ఆయన జూన్ 15న తిరిగి వస్తారని సమాచారం. అతని తల్లి సోనియా గాంధీ కూడా వైద్య కారణాల రీత్యా విదేశాల్లో ఉన్నారు. ఆమెతో పాటు ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు.



డీఎంకే కూడా సమావేశాన్ని వాయిదా వేయాలని కోరినట్టు సమాచారం. జూన్ 12వ తేదీనే రాష్ట్రంలో ఓ ప్రభుత్వ కార్యక్రమం ఉన్నది. ఆ కార్యక్రమానికి సీఎం ఎంకే స్టాలిన్ హాజరు కావాల్సి ఉంది. 2024లో బీజేపీని ఢీకొట్టేందుకు విపక్షాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి ముందుకొచ్చిన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చొరవతో పాట్నాలో సమావేశం జరగనుంది. గత నెలలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేతో భేటీ అనంతరం జూన్ 12న సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# సీఎం కేసీఆర్‌కే మహారాష్ట్ర వంజర్ల మద్దతు..

**మొదటిపేజీ తరువాయి..**

వంజరి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్, నారాయణ ,ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, సురేష్ కాలేరులు తెలిపారు. స్వాతంత్రం లభించిన 70 ఏండ్ల వరకువంజరి కులస్తులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సరైన గుర్తింపు రాలేదని కేసీఆర్‌గారి నాయకత్వంలోనే వంజరి కులస్తులకు గుర్తింపు లభించిందని వారు అన్నారు.

వంజరి కులస్తునికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడమే కాకుండా ఉప్పల్ బాగా యతులో ఎకరం స్థలము నిధులు కేటాయించినందుకు కేసిఆర్ కు తాము




కృతజ్ఞతలై ఉంటామని వారు అన్నారు.

వంజరి కులస్తుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి పట్ల మహారాష్ట్ర వంజరులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన నాయకత్వాన్ని బలపరచ డానికి ముందుకు వస్తున్నారని వారు వివరించారు.మహారాష్ట్రలో దాదాపు 25 నియోజకవర్గాల్లో తెలంగాణ రాష్ట్రంలో 15 నియోజకవర్గాల్లో బలమైన పట్టు ఉన్న వంజరి కులస్తులు బిఆర్ఎస్‌లో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని వారు తెలిపారు. అఖిలభారత వంజరి సేవా సంఘం తరఫున తాము కూడా కేసీఆర్ బలపరచడానికి జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తీర్మానం చేయ బోతున్నామని వారు తెలిపారు.

### స్థలము ,నిధులు పెంచండి... కేసీఆర్‌కు విజ్ఞప్తి

వంజరి కులస్తుల ఆత్మగౌరవ భవనానికి ఉప్పల్ బగాయత్తులో కేటాయించిన ఎకరం స్థలం కోటి రూపాయల నిధులను పెంచి రెండు ఎకరాల స్థలము 5 కోట్ల రూపాయలు కేటాయించాలని వారుకేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర నుంచి అనేకమంది వంజరి కులస్తులు వ్యాపారం వాణిజ్యం ఉద్యోగ వ్యవహారాలతో ప్రతినిత్యం హైదరాబాద్ వచ్చి పోతుంటారని వారం దరికీ వసతి సౌకర్యాలు కల్పించడమే కాకుండా జాతీయస్థాయిలో వంజరి కులస్తులకు సరిపడా వసతి గృహం నిర్మించడానికి మరియు పేద కులస్తు లకు మ్యారేజ్ హాల్ నిర్మించడానికి ఎకరం స్థలం కోటి రూపాయల నిధులు సరిపోవని వాటిని పెంచి రెండు ఎకరాలు ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని వారు ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు విజ్ఞప్తి చేశారు.



# ఉమ్మడి పాలనలో కరెంటివ్వమంటే కాల్పులు జరిపించిండ్రు

**- మంత్రి హరీశ్‌రావు**

**ఇయ్యాల్టి న్యూస్, మెదక్, జూన్ 5:** విద్యుత్ రంగంలో తెలంగాణ అనేక విజయాలను సాధించిందని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు అన్నారు. మెదక్‌లో దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎండాకాలం వచ్చిందంటే నాలుగు కరెంటు కరెంటు ఉండకపోయేదని, తెలంగాణ దేశానికే తలమానికంగా మారింది కాబట్టే దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లుల్లోంచి తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ లేవదీశారన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు కరెంటు బిల్లులు దించమంటే కాల్పులు జరిపించి ఆరుగురి మరణానికి కారణమయ్యాడన్నారు.

# దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ ఫస్ట్ ప్లేస్..

## వార్షిక నివేదికను విడుదల చేసిన మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** ఐటీ రంగంలో హైదరాబాద్ నగరం శరవేగంగా దూసుకుపోతోందని, ఈ రంగంలో ఎంతో పురోగతి సాధించామని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. టీ హబ్‌లో ఐటీ శాఖ 9వ వార్షిక నివేదికను మంత్రి విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్రస్థానంలో నిలబెడతామన్నప్పుడు అనేకమంది ఆశ్చర్యంగా చూశారని, అయినా ఈరోజు దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచేందుకు తమ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందన్నారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సహాయనిరాకరణ చేసినా, ఈ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించగలిగామని, హైదరాబాద్ ఐటి రంగానికి ఎంతగానో ఊతం ఇస్తుందనుకున్న ఐటిఐఆర్



ప్రాజెక్టుని కేంద్రం రద్దు చేసినా, ఈ ప్రగతి సాధ్యం అయ్యేలా చూడగలిగామన్నారు. దీంతోపాటు దాదాపు రెండు సంవత్సరాల పాటు కరోనా సంక్షోభం ఆ తర్వాత మారిన పరిస్థితులను కూడా దాటుకొని ఈ అభివృద్ధి సాధ్యమైందని, గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ ఐటి రంగ వృద్ధిలో అన్ని సూచీల్లో.. జాతీయ సగటును దాటుకొని వేగంగా ముందుకు పోతుందన్నారు.

హైదరాబాద్ నగరాన్ని ఐటి, ఐటి అనుబంధ రంగాల్లో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చగలిగామని మంత్రి కేటీఆర్ వివరించారు.

2013-14లో హైదరాబాద్‌లో ఐటీ ఉత్పత్తులు రూ. 56 వేలు కోట్లు ఉంటే.. అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ రోజు ఒక లక్ష 83 వేల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఐటీ సెక్టార్‌లో 3 లక్షల 20 వేల ఉద్యోగాలు ఉంటే.. ఇప్పుడు 7 లక్షలకు పైచిలుకు ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ఐటీ రంగంలో బెంగళూరుతో పోటీ పడేలా హైదరాబాద్ నిలిచిందని అన్నారు.

# రుతు పవనాలు మరింత ఆలస్యం..

## ఈనెల 7న అంటున్న వాతావరణ శాఖ

**ఇయ్యాల్టి న్యూస్, జూన్ 5:** భారతదేశంలోకి నైరుతి రుతుపవనాల ప్రవేశం మరింత ఆలస్యం కానుంది. నైరుతి రుతుపవనాలు మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఆలస్యంగా కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఇయ్యాల విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. అంటే జూన్ 7వ తేదీకి కేరళను తాక వచ్చని వాతావరణ శాఖ ప్రకటించింది.

వాస్తవానికి వర్షాలు గత కొన్ని రోజులుగా దూబూచులాడు తున్నాయి. అదేసమయంలో నైరుతి రుతుపవనాలు జూన్ 4వ తేదీ నాటికే కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ అధికారులు ముందుగా అంచనా వేశారు. కానీ... ఈ అంచనాలు తారుమారయ్యాయి. జూన్ 7వ తేదీ నాటికి రుతుపవనాలు కేరళను చేరుకుంటాయని తెలిపారు. ఆ తర్వాత అక్కడ నుంచి కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తాయని వెల్లడించారు.

ముందస్తు అంచనా ప్రకారం.. జూన్ 4వ తేదీనే కేరళలోకి రుతు పవనాలు వస్తాయని ప్రకటించారు. అయితే.. బంగాళాఖాతంలో



ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడిందని.. జూన్ 5వ తేదీ సాయంత్రం భారత వాతావరణ శాఖ ప్రకటించింది. మూడు రోజులు ఆలస్యంగా.. అంటే జూన్ 7వ తేదీకి కేరళలోకి రుతు పవనాలు ప్రవేశించొచ్చని అంచనా వేస్తున్నారు. గత నాలుగేళ్లను పరిశీలిస్తే.. ఈ ఏడాది రుతు పవనాల రాక మరింత ఆలస్యమైంది. 2000 సంవత్సరంలో జూన్ ఒకటో తేదీనే ఎంటర్ అయ్యాయి. 2021లో జూన్ 3వ తేదీన కేరళను తాకాయి. 2022లో మే 29వ తేదీనే రుతు పవనాలు భారతదేశంలోకి ప్రవేశించాయి. 2023లో ముందస్తు అంచనా అయితే జూన్ 4వ తేదీకే రావాల్సి ఉన్నా.. ఇప్పుడు దాన్ని సవరించారు అధికారులు. జూన్ 7వ తేదీన కేరళ తీరాన్ని తాకుతాయని ప్రకటించారు.




# బీఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి కేసీఆర్ శంకుస్థాపన..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5:** భారత్ రాష్ట్ర సమితి ఏర్పాటు చేయతలపెట్టిన మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. పార్టీ నేతలకు, కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రం భవన నిర్మాణానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి సీఎం కేసీఆర్ భూమి పూజ చేశారు. "ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్' పేరుతో హైదరాబాద్‌లోని కోకాపేటలో బీఆర్ఎస్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది.

పార్టీ నేతలకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం కోకాపేటలోని 239, 240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బీఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు. బీఆర్ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అన్ని రకాల అనుమతులు లభించినట్లు సమాచారం. పార్టీ నేతలు, శ్రేణులకు శిక్షణ ఇవ్వడం, గ్రంథాలయాలు, సెమినార్ హాల్స్, వసతి సౌకర్యం ఉండేలా భవనాన్ని నిర్మించనున్నారు.

# హైదరాబాద్‌లో రెండో రోజు G-20 మీటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ 5:** రానున్న రోజుల్లో మానవాళికి కి నాణ్యమైన, సమర్థవంతమైన వైద్య చికిత్స, ఔషధాలు, టీకాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రపంచ స్థాయిలో సమిష్టి చర్యలు అవసరమని కేంద్ర ఎరువులు, రసాయనాలు శాఖ




సహాయ మంత్రి ఖుబా స్పష్టం చేశారు. ఇందుకుగాను పరిశోధన, ఆవిష్కరణలలో అన్ని దేశాల మధ్య సాకారం, సమన్వయం అవసరమని అన్నారు. హైదరాబాద్ HICCలో వైద్య రంగంపై జరుగుతున్న జి -20 వర్కింగ్ గ్రూప్ సమావేశాల్లో భాగంగా ఇయ్యాల వైద్య చికిత్స, టీకాలు, ఔషధాల తయారీ లో ప్రపంచ స్థాయి లో చర్యలను బలోపేతం చేయడం జరిగిన చర్చలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు.

ద ఈ సందర్భంగా ఖుబా మాట్లాడుతూ... భారత్ ఫార్మసీ ఆఫ్ ద వరల్డ్‌గా గుర్తింపు సాధించిందని అన్నారు. భారత్‌లో తయారయ్యే జెనరిక్ ఔషధాలు 200 దేశాలకూపైగా ఎగుమతి అవుతున్నాయి చెప్పారు. అమెరికా తనకు అవరమయ్యే జెనరిక్ మందులలో 40 శాతాన్ని భారత్ నుండి దిగుమతి చేసుకుంటోందని చెప్పారు.

అంతకుముందు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రీజనల్ రిసెర్చ్. నెట్వర్క్ అవసరం వుందని అన్నారు.

అకస్మాత్తుగా ఆయా ప్రాంతాల్లో ఎదురయ్యే వ్యాధులు, ప్రాణాంతక రోగాల రోగాల నుండి మానవాళినే కాకుండా యావత్ జీవరాశి, పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఇందుకు స్థానిక పరిజ్ఞానంను కూడా ఉపయోంచుకోవాలన్నారు. ఇందుకు స్థానిక వైద్య విధానాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. నైపుణ్యం, పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవాలని రాజేష్ భూషణ్ జి 20 సభ్య దేశాలకు సూచించారు.

# ఫైనల్లో ఇండియా, ఆస్ట్రేలియా ఆడే పిచ్ ఇదే.. గ్రీన్ గార్డెన్‌లా ఉందంటున్న నెటిజన్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ (ఔజ ఖీఱఅఖశ్రీ 2023) తేదీ ఖరారైనప్పటి నుంచి ఓవల్ స్టేడియం వార్తల్లో నిలిచింది. అక్కడ గెలుపు ఎవరిది? పిచ్ బౌలర్లకు అనుకూలిస్తుందా? లేదంటే బ్యాటర్లకు స్వర్గధామంగా నిలుస్తుందా? అనే చర్చల ఊపందుకున్నాయి. మరో రెండు రోజుల్లో ఫైనల్ ఫైట్ ఉందనగా.. ఓవల్ పిచ్ ఫొటో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. జూన్ 7న భారత్, ఆస్ట్రేలియా జట్లు ఇదే పిచ్‌పై ఫైనల్లో తలపడనున్నాయి.

పచ్చిక ఉన్న ఆ పిచ్ గురించి ఫ్యాన్స్ రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. 'గ్రీన్ గార్డెన్' అని ఒక నెటిజన్ కామెంట్ పెట్టాడు. 'పిచ్ మీద గడ్డి ఎక్కువ ఉంది' అని మరికొందరు పోస్ట్ చేశారు. గత మ్యాచ్ ఫలితాలను బట్టి పిచ్ ఫాస్ట్ బౌలర్లకు సహరిస్తుందని చెప్తున్నారు. అదే జరిగితే ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్‌తో కూడిన ఆసీస్ పేస్ దళాన్ని ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పెద్ద సవాలే. అయితే.. షమీ, సిరాజ్ కూడా ఆస్ట్రేలియా ఆటగాళ్లను ఇబ్బంది పెట్టగలరు.

## న్యూయార్క్‌లో ఎన్నారైలతో రాహుల్ మీటింగ్..

# కేంద్రం పనితీరుపై ఫైర్..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** అమెరికాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీని టార్గెట్ చేశారు. న్యూయార్క్‌లో ప్రవాస భారతీయులనుద్దేశించి మాట్లాడిన రాహుల్ గాంధీ.. ఒడిశా రైలు ప్రమాద ఘటనను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ ముందుకు చూడకుండా కారు రియర్ వ్యూ అద్దాన్ని చూసి డ్రైవింగ్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. అందుకే కారు ముందుకు వెళ్లకుండా రోడ్డు ప్రమాదాలకు గురవుతోందని ప్రధాని మోదీకి అర్థంకావడంలేదన్నారు. ప్రధాని మోదీ, మంత్రులు, బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారు భవిష్యత్తు గురించి మాట్లాడటం లేదని.. గతాన్ని గురించే తవ్వుతున్నారని విమర్శించారు. వారి వైఫల్యాలకు గతంలోని వ్యక్తులను, ప్రభుత్వాలను నిందిస్తున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైలు ప్రమాదాలు జరిగితే, దానికి బ్రిటీష్ పాలనను నిందించలేదన్నారు.

ఆ ఘటనకు నైతిక బాధ్యతవహిస్తూ లాల్ బహదూర్ శాస్త్రీ తన పదవికి రాజీనామా చేశారని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అయితే నేటి పాలకులు తమ వైఫల్యాలకు గతంలోని వ్యక్తులు, ప్రభుత్వాలను నిందిస్తున్నారని అన్నారు. తమ వైఫల్యాలను అంగీకరించేందుకు సిద్ధంగా లేరని విమర్శించారు.

# పాపం... ఫస్ట్ నైట్ అయ్యింది లాస్ట్ నైట్...

**ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 5:** ఎన్నో కొత్త ఆశలతో కొత్త జీవితాన్ని ప్రారంభించింది ఆ జంట.. అయితే అంతలోనే అంతులేని విషాదం నిండిది. మొదటి రాత్రే వారికి చివరి రాత్రి అయ్యింది. ఈ విషాద సంఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాకు చెందిన 24 ఏళ్ల ప్రతాప్ యాదవ్‌కు, 20 ఏళ్ల పుష్పతో వివాహం జరిగింది. వివాహ తంతు పూర్తయ్యాక కొత్త జంటకు శోభనం ఏర్పాట్లు చేశారు పెద్దలు.



అయితే గదిలోకి వెళ్లే ముందు బాగానే ఉన్న కొత్త జంట, ఉదయం గది తలుపులు తెరిచి చూడగానే మంచంపై విగత జీవులుగా కనిపించారు. దీంతో దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దగ్గరల్లోని ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టంలో తెలిన వివరాల ప్రకారం కొత్త జంట మృతికి గుండెపోటు కారణంగా తెలిపింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ అధికారికంగా వెల్లడించారు. ఇక ఇద్దరు నవ దంపతుల మృతదేహాలను ఒకే చోట దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సంఘటన గత నెల 30వ తేదీన జరిగింది. అప్పటి వరకు సంతోషంగా ఉన్న పెళ్లింట్లో ఇద్దరు మరణించడంతో విషాద సంఘటన చోటు చేసుకుంది.

# వామ్మో.. వీడు మామూలోడు కాదు..
# పుట్టిన మూడు రోజులకే లేచి నడిచే యత్నం..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** పుట్టిన శిశువు వెంటనే కళ్లు తెరలేడు. దానికి కొంత సమయం పడుతుంది. అలాగే శిశువు దాదాపు మూడు నెలలకు గానూ పక్కకు జరగటం, బోర్లా పడటం చేస్తుంటారు. 6 నెలల నుండి 1 సంవత్సరం లోపు నడవడం నేర్చుకుంటుంది. ప్రతి తల్లిదండ్రులకు వారి పిల్లల తొలి అడుగు చాలా ప్రత్యేకమైనది. ఈ క్షణాన్ని మాటల్లో వర్ణించలేం. అయితే, ఇక్కడ ఓ చిన్నారి చేస్తున్న పనులు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ పసికందు కొన్ని నెలల్లో కాదు మూడు రోజుల్లోనే నడక ప్రారంభించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రకరకాల విషయాలు వెలుగులోకి వచ్చాయి. మే 25న ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ క్యూట్ వీడియో వైరల్ అవుతోంది. ఇది పిల్లల తల్లి అయిన (ఏసమంత ఎలిజబెత్) అనే వినియోగదారు షేర్ చేశారు. ఆమె వీడియోకి క్యాప్షన్‌లో ఇలా వ్రాశాడు – ఇది జరిగిందని నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



ఇక వైరల్ అవుతున్న ఫోటోలో మూడు రోజుల పసికందు ఆసుపత్రి బెడ్‌పై బోర్లా పడటానికి, మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నట్లు మనం చూడొచ్చు.. అతని తల్లి ఈ ప్రత్యేక క్షణాన్ని చూసి చాలా ఆశ్చర్యపోయింది. ఇదేలా సాధ్యం అనుకుని వెంటనే వీడియో రికార్డ్ చేశారు. మూడు రోజుల పసికందు ఇలా నడవడం మునుపెన్నడూ చూడలేదు. ఇది జరిగినప్పుడు ఆసుపత్రి గదిలో ఆ తల్లి, తన అమ్మ మాత్రమే ఉన్నారని చెప్పింది. వీడియో రికార్డ్ చేయటం ద్వారా విషయం తెలిసింది. లేదంటే ఎవరూ నమ్మేవారు కాదని చెప్పింది. తన భర్త కూడా అక్కడ లేరని చెప్పింది. తాను తన భర్తకి వీడియో చూపించటం ద్వారానే అతగు తన మాట విన్నాడు అని చెప్పింది.

# విద్యా సంస్థల ర్యాంకింగ్స్ విడుదల చేసిన కేంద్రం..





### మన హైదరాబాద్ వర్సిటీ ఏ స్థానంలో ఉందంటే..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 5:** కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. 2022కి గాను విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ–మద్రాస్ ఓవరాల్‌గా అగ్ర స్థానంలో నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో ఐఐఎస్సీ–బెంగళూరు, ఐఐటీ–బాంబే, ఐఐటీ–ఢిల్లీలు నిలిచాయి. 10వ స్థానంలో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఉంది. యూనివర్సిటీల ర్యాంకింగ్‌లో మొదటి స్థానంలో ఐఐఎస్సీ–బెంగళూరు, రెండో స్థానంలో జేఎన్యూ–న్యూఢిల్లీ, మూడోస్థానంలో జామియా మిలియా యూనివర్సిటీ–న్యూఢిల్లీ నిలిచాయి. ఇక యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 10వ స్థానం దక్కించుకుంది. వరంగల్‌లోని నేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 45వ స్థానంలో నిలవగా ఉస్మానియా యూనివర్సిటీ 46వ స్థానంలో ఉంది. ఇక యూనివర్సిటీల విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీకి 22వ స్థానం, ఆంధ్రా యూనివర్సిటీకి 36వ స్థానం దక్కింది. ఇంజనీరింగ్ విభాగం విషయానికొస్తే.. మొదటి స్థానంలో ఐఐటీ (మద్రాస్), 10వ స్థానంలో ఐఐటీ (హైదరాబాద్), 21వ స్థానంలో ఎన్ఐటీ (వరంగల్) నిలిచాయి. మేనేజ్మెంట్ విభాగంలో అగ్రస్థానంలో ఐఐఎం–అహ్మదాబాద్, రెండో స్థానంలో ఐఐఎం–బెంగళూరు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఫార్మసీ విభాగంలో మొదటి స్థానంలో జామియా హమ్‌దర్ద్ (న్యూఢిల్లీ), రెండోస్థానంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (హైదరాబాద్), ఆర్కిటెక్చర్ విభాగంలో మొదటి స్థానంలో ఐఐటీ–రూర్కీ, 7వ స్థానంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) నిలిచాయి.

# 48 గంటలు అస్సలు రెస్ట్ లేకుండా...
# 15 వందల మంది కార్మికుల కష్టం..

## రెండు లైన్లు పునరుద్ధరణ





**ఇయ్యాల్టి న్యూస్, ఒడిషా, జూన్ 5:** ఒడిశా రైలు ప్రమాదంలో రైల్వే లైన్‌ను పునరుద్ధరించేందుకు.. ఆగ్నేయ రైల్వేతో పాటు తూర్పు కోస్తా రైల్వే, అధికారమంతా రంగంలోకి దిగింది. సుమారు 1,500 మందికి పైగా కార్మికులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు 48 గంటలుగా నిర్విరామంగా క్షేత్ర స్థాయిలో పనులు చేస్తున్నారు. తొలి రోజు నుంచి తీరిక లేకుండా పనిచేస్తున్న.. సిబ్బంది స్థానంలో పని చేయడానికి వాల్తేరు డివిజన్ నుంచి ఇయ్యాల 280 మంది సిబ్బందితో.. ప్రత్యేక రైలు బహనాగ బజార్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఒడిశా, బంగాల్ రైల్వే ఉన్నతాధికారులు, వాల్తేరు డీఆర్ఎం అనూప్ శత్పథి పునరుద్ధరణ పనులు పర్యవేక్షిస్తున్నారు.

కాగా...ప్రమాదం జరిగిన 51 గంటల తర్వాత డౌన్‌లైన్ పునరుద్ధరించారు. తర్వాత రెండు గంటలకే అప్‌లైన్ కూడా సిద్ధమైంది. ఈ సెక్షన్ నుంచి మూడు రైళ్లను ప్రయోగాత్మకంగా నడిపామని.. మరో ఏడు రైళ్లను పరిశీలించనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆదివారం రాత్రి 10.40 గంటలకు సిద్ధమైన మార్గంలో తొలి గూడ్స్ రైలును రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రారంభించారు. వైజాగ్ నౌకాశ్రయం నుంచి రవుర్కేలా ఉక్కు కర్మాగారానికి బొగ్గును తీసుకెళు_న్న రైలును మంత్రి ప్రారంభించారు. బెంగళూరు–హౌవ్‌డా రైలు ప్రమాదానికి గురైన ట్రాక్‌పైనే ఈ గూడ్సు పరుగులు పెట్టింది. తర్వాత వివిధ రైళ్లు బాలేశ్వర్ మార్గంలో తిరుగుతున్నాయి. లూప్‌లైన్ పనులు మాత్రం ఇంకా సాగుతున్నాయి. గూడ్సు సహా ప్యాసింజర్ రైళ్లను కూడా ప్రమాదం జరిగిన మార్గంలో తిప్పుతున్నారు. అయితే ఆ ప్రదేశంలో మాత్రం నెమ్మదిగా నడుపుతున్నారు. అత్యంత వేగంగా ప్రయాణించే వందే భారత్‌ను కూడా ప్రమాద స్థలిలో వేగం తగ్గించి నడుపుతున్నారు.

# గద్వాల జిల్లాలో విషాదం...

### ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు మృతి

**ఇయ్యాల్టి న్యూస్, గద్వాల, జూన్ 5:** గద్వాల జిల్లాలోని మానవ పాడు మండలం బొరవెల్లి గ్రామంలో ఇమామ్ ఇంట్లో శుభకార్యం జరుగుతుంది. దీని కోసం బంధువులైన కర్నూల్‌కి చెందిన ఇబ్రహీం, ఇస్మాయిల్ కుటుంబాలు వచ్చాయి. రెండు కుటుంబాల్లోని మొత్తం 11 మంది బాల బాలికలు కలిసి ఇటిక్యాల మండలం మంగంపేట గ్రామ శివారులో కృష్ణా నదిలో ఈతకు వెళ్లారు. నదిలోకి దిగిన చిన్నారుల్లో నలుగురు గల్లంతు అయ్యారు. దీంతో స్థానికులు నదిలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు నలుగురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో ఆ గ్రామం అంతా విషాదఛాయలు అలుముకున్నాయి. చనిపోయిన వారిని ఆఫ్రిన్ (17), సమీర్ (8), నౌసిన్ (7), రిహన్(15)గా గుర్తించారు.



# సీఎం గుడ్‌న్యూస్....



### రూ.500కే గ్యాస్ సిలిండర్..ఎక్కడంటే...

**ఇయ్యాల్టి న్యూస్, రాజస్థాన్, జూన్ 5:** రాష్ట్రంలోని 14 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ప్రకటించారు. ఇందిరా గాంధీ గ్యాస్ సిలిండర్ సబ్సిడీ స్కీమ్ కింద.. సోమవారమే సిలిండర్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఒక్కో సిలిండర్‌పై రూ.640 సబ్సిడీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గతంలో తాను ఇచ్చిన హామీకి అనుగుణంగా తాజా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వాస్తవానికి.. రాష్ట్రంలో 80 లక్షల కుటుంబాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయని గహ్లోత్ పేర్కొన్నారు. అయితే.. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన గణాంకాలు రాలేదని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సేకరించిన సమాచారం ప్రకారం అర్హులను గుర్తించి, ప్రస్తుతానికి 14 లక్షల కుటుంబాలకు సిలిండర్ సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు.

# నీట్ (యూజీ) ప్రాథమిక ఆన్సర్ కీ విడుదల..

### ఫలితాలు ఈ వారంలోనేనా?

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 5:** దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ పరీక్ష ప్రాథమిక కీని విడుదల చేసింది. గత నెల మే 7న ఈ పరీక్ష భారత్‌తో పాటు పలు విదేశాల్లో మొత్తం 4097 సెంటర్లలో నిర్వహించగా 20,87,449మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష జరిగిన దాదాపు నెల రోజుల తర్వాత ప్రాథమిక కీని అధికారులు విడుదల చేశారు. ప్రొవిజినల్ ఆన్సర్ కీలతో పాటు ఓఎంఆర్ ఆన్సర్ షీట్లు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ఆన్సర్ కీని ఛాలెంజ్ చేసేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఎన్‌టీఏ విడుదల చేసిన సమాధానాల కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే జూన్ 6 రాత్రి 11.50 గంటల వరకు ఛాలెంజ్ చేసుకొనేందుకు సమయం ఇచ్చారు. ఒక్కో సమాధానాన్ని ఛాలెంజ్ చేసేందుకు రూ.200లుగా చెల్లించాల్సి ఉంటుంది. కీపై విద్యార్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం త్వరలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నారు. అయితే, గతంలో ట్రెండ్స్‌ను ఆధారంగా చేసుకొని ఈ వారం రోజుల్లోనే నీట్ (యూజీ) ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నట్టు పలు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి.

# ఇప్పుడు చెక్కతో కూడా మద్యం తయారీ...

## మందు బాబులకు కిక్కిచ్చే న్యూస్..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5: మన దగ్గర మందుప్రియులకు కొదువే లేదు. చాలా మందికి ఆల్కహాల్ అంటే చెప్పలేనంత ఇష్టం. కొందరికి బీర్, కొందరికి విస్కీ, కొందరికి రమ్, కొందరికి వైన్, ఇంకొందరికి ఇంకేదో ఇష్టం. ఇలా మద్యంలో అనేక రకాలు, భిన్నమైన రుచులతో ఉంటాయి. ద్రాక్ష, బియ్యం, బంగాళదుంపలు, చెరకు నుండి ఆల్కహాల్ తయారవుతుందని మీరు ఇప్పటి వరకు వినే ఉంటారు. అయితే, మీరు ఎప్పుడైనా చెక్కతో కూడా ఆల్కహాల్‌ను తయారు చేస్తారనే మాటాలు విన్నారా..? అవును.. ఇది నిజమే.. ఇప్పుడు చెక్కతో ఆల్కహాల్ తయారు చేసే మార్గాన్ని పరిశోధకులు కనుగొన్నారు. జపాన్‌లోని కొందరు శాస్త్రవేత్తలు చెక్కతో కూడా ఆల్కహాల్ తయారు చెయ్యొచ్చు అంటున్నారు. జపాన్‌లోని సెడార్ అనే చెట్టు నుంచి ఆల్కహాల్ తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. జపాన్‌లోని ఒక ప్రదేశంలో 1600లో దేవదారు చెట్లను నాటారు. 1916 లో, ఈ చెట్టు నుండి ద్రవం రావడం గమనించారు.. ఈ ద్రవం తెలుపు రంగులో ఉంది. ఈ దేవదారు చెట్టు నుండి దాదాపు 35 లీటర్ల ద్రవం వచ్చింది. ఇప్పుడు పరిశోధకులు ఈ ద్రవం నుండి ఆల్కహాల్‌ను ఉత్పత్తి చేసే పద్ధతిని కనుగొన్నారు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, మిథనాల్ మొదట దేవదారు, చెర్రీ చెట్ల నుండి వచ్చింది. ఈ మిథనాల్ తాగినంత శరీరానికి ఎలాంటి హాని కలిగించదు. పెయింట్స్, ప్లాస్టిక్స్ తయారీలో మిథనాల్ ఉపయోగిస్తారు. ఇది కాకుండా, ఇంధనం తయారీకి కూడా మిథనాల్ ఉపయోగిస్తారు.







# లిప్ లాక్‌తో రెచ్చిపోయిన అనసూయ..

### నెటిజన్స్ ఏమంటున్నారంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** బుల్లితెర నుంచి సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన వారిలో చాలా మంది సక్సెస్ అయ్యారు. ఆ లిస్ట్ లో ముఖ్యంగా చెప్పాల్సింది అనసూయ గురించే.. యాంకర్ గా తన అందం, చలాకీతనంతో ఆకట్టుకున్న అనసూయ సినిమాల్లోనూ రాణిస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన రంగస్థలం సినిమాలో రంగమత్తగా నటించి మెప్పించింది ఈ బ్యూటీ. ఆ తర్వాత పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి మెప్పించింది అనసూయ. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. అలాగే తన పై విమర్శలు చేసే వారికి తన స్టైల్లో కౌంటర్లు ఇస్తూ ఉంటుంది అనసూయ. తనను ట్రోల్ చేసే నెటిజన్స్ కు సోషల్ మీడియా వేదికగా వార్నింగ్ లు కూడా ఇస్తూ ఉంటారు అనసూయ. ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో రేంజ్ లో వైరల్ అవుతూఉంటాయి. తాజాగా ఈ అమ్మడు భర్త తో కలిసి విదేశాల్లో వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటిలో అనసూయ హాట్ గా కనిపించి కవ్విస్తున్నారు. కాగా ఈ ఫొటోస్ లో భర్తకు లిప్ లాక్ ఇస్తూ ఫొటోకు ఫోజ్ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఫోటోలు కాస్త వైరల్ అవుతున్నాయి. అనసూయ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. కొంతమంది పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నా.. మరి కొంతమంది మాత్రం నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు.



General

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# మహా భారతంలో...
# శకుని మామ కన్నుమూత..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 5:** మహా భారత్ సీరియల్‌లో శకునిగా నటించిన నటుడు గుఫి పైంటాల్( 80) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజులుగా ఐసీయూలో ఉన్న గుఫి.. ఇయ్యాల ఉదయం 9 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచారని సమాచారం. గుఫి మరణవార్త తెలుసుకున్న పలువురు బాలీవుడ్ ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపారు. 1975లో వచ్చిన రఫూ చక్కర్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆయన.. ఆ తర్వాత దిల్లగి, దేశ్ పరదేశ్, సుహాగ్ వంటి సూపర్ హిట్ చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్నాడు. గుఫీ సినిమాలతో పాటు పలు టీవీ షోలలో కూడా నటించాడు. బహదూర్ షా జఫర్, కానూన్, ఓం నమః శివాయ, సీఐడీ, కోయి హై ద్వారకాధీష్ భగవాన్ శ్రీ కృష్ణ, రాధాకృష్ణ, జే కనియాలాల్ షోలలో కనిపించాడు. ఇక మహాభారత్ సీరియల్‌లో ఆయన చేసిన శకుని పాత్ర ప్రేక్షకుల్లో ఆయనకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. 80 సంవత్సరాల వయసున్న గుఫి పైంటాల్‌కు ఓ కొడుకు, కోడలితో పాటు ఓ మనవడు ఉన్నారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు అంధేరి సబర్బన్‌లోని శ్మశానవాటికలో గుఫి అంత్యక్రియలు జరగనున్నాయి.



## అందమె అమ్మాయిగా రెడీ అయితే..





## దియాలా ఇట్లుంటది మరి...?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** ఖుషీ రవి..... ఈ పేరు తెలుగు ప్రేక్షకులకు అంతగా తెలియకపోవచ్చు... కానీ... దియా అంటే మాత్రం టక్కున గుర్తుపట్టేస్తారు. అంతగా ప్రేక్షకులకు చేరువైంది ఆ చిత్రం. 2020లో కన్నడలో విడుదలైన దియా చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ముఖ్యంగా ఈ సినిమా యూత్‌ను ఆకట్టుకుంది. ఇందులో ఖుషీ రవి ప్రధాన పాత్రలో నటించింది.

## చూసి మూర్వాలె.....

### హంసలో హొయలు ...పింక్ సారీలో

## పిచ్చెక్కిస్తున్న అషు...


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 4:** డబ్‌స్మాష్ వీడియోలతో జూనియర్ సమంతగా క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ అషూ రెడ్డి ... బిగ్‌బాస్ సీజన్ 3 లో కంటెస్టెంట్‌గా టాలీవుడ్ ప్రేక్షకులకు మరింత చేరువైంది. దీని తర్వాత టీవీ షోలు, సినిమాలతో బిజీగా మారిపోయింది. ఇటీవల విడుదలైన ఫోకస్ సినిమాలో పోలీస్‌గానూ నటించి మెప్పించింది. ప్రస్తుతం 'ఎ మాస్టర్ పీస్' చిత్రంలో కథానాయకిగా నటిస్తుంది. తాజాగ అషు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలకు పోరగాళ్లు ఫిదా అయిపోతున్నారు



## సింగర్ రాహల్ సిప్లిగంజ్ ఇంట్ల పెళ్లి సందడి..

### సినీ, రాజకీయ ప్రముఖులు అటెండ్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 5: రాహుల్ సింప్లిగంజ్.. తెలుగు రాష్ట్రాల్లో ఈపేరు తెలియనివారుండరు. సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నాడు. యూట్యూబ్ వీడియోస్ నుంచి మొదలైన రాహుల్ ప్రయాణం ప్రపంచప్రఖ్యత ఆస్కార్ వేదిక వరకు చేరింది. తన గాత్రంతో యావత్ దేశ ప్రజలనే కాదు.. ప్రపంచాన్ని మైమరపించాడు. ఎప్పుడూ తన పాటలతో అలరించే రాహుల్.. ఇప్పుడు నటుడిగానూ మెప్పించాడు. ఇటీవల విడుదలైన రంగమార్తండ సినిమాలో రాహుల్ నటనకు ప్రశంసలు అందుకున్నాడు. ఇదిలా ఉంటే.. తాజాగా రాహుల్ సిప్లిగంజ్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. రాహుల్ సిప్లిగంజ్ వివాహ వేడుక హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో




సినీప్రముఖులు.. రాజకీయ నాయకులు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాహుల్ దగ్గరుండి తమ్ముడి పెళ్లి పనులు చూసుకున్నారు. పెళ్లికి సంబంధించిన కొన్ని ఫోటోలను రాహుల్ తన ఇన్ స్టా వేదికగా షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

## రేపు ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్..

### చీఫ్ గెస్ట్‌గా చినజియర్ స్వామి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5: పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఓవైపు ప్రాజెక్ట్ కె, సలార్ చిత్రాలు షూటింగ్ జరుపుకుంటుండగా..మరోవైపు ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నో అంచనాలు నెలకొన్న ఈసినిమా ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. రేపు తిరుపతిలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్న సంగతి తెలిసిందే. ఇండియన్ సినీ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆదిపురుష్ మెయిన్ స్టేజ్ పనులకు సంబంధించిన వీడియోస్ నెట్టింట వైరలవుతుండగా.. ఈ వేడుకకు దాదాపు లక్ష వరకు అభిమానులు రానున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా జిన జీయర్ స్వామి రాబోతున్నారు.

తిరుపతి వేదికగా రేపు జరిగే ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చిన జియర్ స్వామి గెస్ట్ గా రానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఇక ఈ ఈవెంట్ లో అజయ్-అతుల్ జై శ్రీరామ్ పాటకు లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నారు. అంతేకాకుండా దాదాపు రెండోందల సింగర్స్, రెండొందల డ్యాన్సర్లు ముంబై నుంచి ఈ వేడుకకు వస్తున్నారు. సుమారు రెండు కోట్ల ఖర్చుతో బిగ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. రామాయణం ఇతిహాసం ఆధారంగా డైరెక్టర్ ఓంరౌత్ రూపొందించిన ఈ సినిమాలో ప్రభాస్ రాముడిగా.. కృతి సనన్ సీత పాత్రలో కనిపించనుండగా.. రావణుడిగా సైఫ్ అలీ ఖాన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్ నటించారు.





### ఒళ్ళు గగుర్పొట్టిస్తున్న సైతాన్ ట్రైలర్..

## పచ్చి బూతులతో రచ్చ రచ్చ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** ఆనందో బ్రహ్మ , యాత్ర వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి పేరుతెచ్చుకున్న మహి వీ రాఘవ్ డైరెక్ట్ చేస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ సైతాన్ ... ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఈ నెల 15 నుండి స్ట్రీమ్ కానున్న ఈ సిరీస్





నుండి తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. బోల్డ్ కంటెంట్ తో, బూతు డైలాగ్స్ తో ఒళ్ళు గగుర్పొడిచేలా ఉంది ఈ ట్రైలర్. ఒక్కో సీన్ ఒక్కో షాట్ నెక్స్ట్ లెవల్లో ఉన్నాయి. పక్క పొలిటికల్ అండ్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. ట్రైలర్లో చూపించినదానికంటే ఎక్కువ బోల్డ్ కంటెంట్ ఉండనున్నట్లు సమాచారం, రిషీ, శెల్లి, దేవయాని ఈ వెబ్ సిరీస్ లో ప్రధాన పాత్రలు పాత్రలు పోషిస్తున్నారు. మరి ఈ బోల్డ్ కంటెంట్ సైతాన్ సిరీస్ ప్రేక్షకులను ఏమేరకు ఆకట్టుకుంటుందో తెలియాలంటే జూన్ 15 వరకు ఆగాల్సిందే.



## చీరలో వెన్నెలలా మెరిసిపోతున్న ఈషా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** తెలుగమ్మాయి ఈషా రెబ్బ అందానికి ఫిదా కానీ పోరగాళ్లు ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. ఈషా రెబ్బా అంతకుముందు ఆ తర్వాత చిత్రంతో వెండితెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందం, అభినయంపరంగా మంచి మార్కులు తెచ్చుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన అరవింద సమేతలో పూజాహెగ్డే సిస్టర్ గా నటించింది ఈషా. ఇటీవలే 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ లోనూ నటించింది ఈ చిన్నది. ప్రస్తుతం సుదీర్ బాబుకు జోడిగా మామ మశ్చేంద్ర చిత్రంలో నటిస్తుంది.

### లేటెస్ట్ లుక్స్‌లో ఆహా అనిపిస్తున్న సంయుక్త..





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 5:** భీమ్లా నాయక్ సిన్మాతో తెలుగు తెరకు పరిచయం అయింది సంయుక్త మీనన్. ఈ సీన్మతో లో రానా భార్యగా కనిపించి నటనపరంగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసార సినిమాలో చేసింది. ధనుష్ సార్ సినిమాలో హీరోయిన్‌గా మరో హిట్ అందుకుంది. ఇటీవలి విరూపాక్ష చిత్రంలో తన నటనతో ప్రేక్షకుల ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉంది ఈ భామ. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫొటోస్ వైరల్‌గా మారాయి.

## అందాల ఆకాశం..

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838